


ప్రతి శీతాకాలం చలిగాలి రైలుని ఒక స్టేషనుండి మరొక స్టేషనుకు తోడ్తూవుంది రాత్రి దగ్గర దగ్గర కావస్తూంది చీకటి బావుర బావురుమంటూ ఆవులిస్తున్నట్టుంది రైలునుండి మూటతో సహా దిగినవ్యక్తి చలిగాలినిగూడా లెక్క చేయకుండా, ఆయాసపడుతూ గబగబా సాగిపోతూ వున్నాడు రైలు కదిలి వెళ్లి పోయింది

"ఎవరది" నిశ్శబ్దంగా వుండడంవల్ల శబ్దం రెట్టించింది ఆ వ్యక్తికి గుండెల్లో రాయిపడింది, పోలీసను కాని శరీరం వణక సాగింది కాళ్ళు ముందుకు సాగడంలేదు, పిలిచిన వ్యక్తి లైటుతో సహా దగరకు వచ్చాడు "ఏయ్! టిక్కెట్టేది" అని వచ్చినవ్యక్తి అధికార పూర్వకంగానే అడిగాడు వణుకుతున్న చేతులతో జేబు నుండి టిక్కెట్టుతీసి యిచ్చాడు.

"ఈమూటకు లగేజ్ పాస్ ఏది?" "లగేజ్ చేయడానికి టైము లేకపోయింది, బాబయ్యా అందుచేత చేయలేకపోయాను" "చేసేది దొంగపని దానికితోడు మరో దొంగపని దానిని కప్పి పుచ్చడానికి అబద్ధాలు" అంటూ యీసడించుకున్నాడు మహాసత్య వ్రతుడులాగ "సరే! అదంతా నాకెందుకు ఎక్సెస్ మూడురూపాయలవుతుంది కట్టి రసీదు తీసుకుని మరీ వెళ్ళు లేకపోతే పోలీసుకు పట్టిస్తా"

పోలీసు మాట వినగానే ఆవ్యక్తికి నిలువెల్లా ముచ్చెమటలు పోశాయి "బాబయ్యా! క్షమించాలి ఏదో కడుపు కక్కుర్తి ఏం, చేయమంటారు మీరంత దిగితే ఎట్లా నాదగ్గర డబ్బులేదు ఇదిగో! ఈ రూపాయి తీసుకోండి" "నాకేం ధర్మానికిస్తున్నావా!" "లేదుబాబయ్యా! అట్లా అంటారా! ఉంటే యిచ్చేవాడినే ఈసారికి దయదల్చండి" అంటూ, జేబు నుండి రూపాయి కాయితం, తీసి మాస్టరు గారిచేతిలో పెట్టబోతుండగా, "మాస్టరు గారూ!" అంటూ పోర్టరు పిలిచాడు పోర్టరు పిలుపు విని మాస్టరు వాడెక్కడ భాగంకు వస్తాడోనని, "సరే యీసారికి వెళ్ళు" అంటూ ఎంతో దయగా మాట్లాడాడు 'వెధవలు పట్టుకుంటే ఏమిస్తారు చేసేవి, వెధవపనులు,' అంటూ లోపలికి వెళ్లిపోయాడు పోర్టరుకేదీమీ అర్థంగాక, వసూలైన టిక్కెట్లు పేర్చుకొని తనూ లోపలికి వెళ్లాడు

బ్రతుకు జీవుడా అనుకుంటూ, ఆవ్యక్తి మూట బరువుగా వున్నప్పటికి, ఎక్కడ పోలీసువాడు వస్తాడోనని భయంకొద్దీ గబగబ నడచి వంతెన మలుపుతిరిగాడు నెత్తి మీద మూటభారం ఎక్కువైంది అందువల్ల యిక నడువలేక, ఎక్కడైనా రిక్షా దొరుకుతుందేమోనని, మూటకిందికి దించి నలువైపులా కలయచూశాడు కాని ఎక్కడా రిక్షా కనిపించలేదు ఒక దగ్గిర కొంచెం దూరంలోమాత్రం ఒక రిక్షా కనిపించింది ఏరిక్షా అని పిలిచాడు కాని జవాబులేదు, నెమ్మదిగా మూటనెత్తిని పెట్టుకొని, రిక్షా దగ్గరకు వెళ్లాడు రిక్షావాడు పగలంతా చేసిన కష్టాన్ని సేదతీర్చుకుంటున్నట్లు సగం శరీరం రిక్షాలోవుంచి, మగతగా నిద్రపోతూ వున్నాడు చలికి శరీరాన్ని ముడుచుకుంటూ. "ఏయ్! రిక్షా!" అని వచ్చినవ్యక్తి పిలుపును నూతిలో విన్నట్లు

(12-వ పేజీ చూడండి)

# ఎక్కడుంది న్యాయం?

(8-వ పేజీ తరువాయి)

వినీ రిక్షావాడు ఉలిక్కి పడిలేచి ఏంబాబూ! ఎక్కండి అని అడిగేడు అతనిని, అతని మూటనీ చూసి కూలీ దొరుకుతుందన్న సంతోషంతో "ఏరా! నిద్రబోతు వెధవలు రిక్షా ఎట్లా లాగుతార్రా! కొత్తపేట కెళ్లాలి వస్తావా!" అన్నాడు అతనినిద్రమత్తును చూసి సందేహంగానే "ఎందుకు రానుబాబూ! ఎక్కండి కొత్తపేటలో ఎక్కడ" కొత్తపేట ఆంజనేయులస్వామి గుడివద్ద అంటూ మూటతోసహా బండిలో కూర్చున్నాడు రిక్షావాడొక్కసారి బద్ధకంగా వొళ్ళువిరిచి "మీ దేవో తీ బాబయ్యా! యింతకాలం చలికాలం కావడంవల్లనో ఏమో! కూలీ దొరకలేదన్నాడు దానికి బండిలోని వ్యక్తినుండి జవాబు రాలేదు మళ్లీ ప్రారంభించాడు 'కొత్తపేట కెళ్లవలసినవారు బెజవాడలో దిగితే దగ్గరకదా! యిక్కడెందుకు దిగారు బాబూ!" "ఎందుకేమిటి నీమొగంపొట్ట కూటికి తంటాలు అక్కడ యీమూటతో దిగితే రేషనోళ్లు, పోలీపోళ్లు తయారు" దానితో రిక్షావాడికర్థమయింది సత్యన్నారాయణపురంలో ఎందుకు దిగాడో అతనివద్ద బియ్యపుమూట వున్నదని రిక్షావాడు యింకేమీ మాట్లాడకుండా, విసురుగానే బండిని నడుపుతున్నాడు బండిలాగే వేగానికి చలి మరీ ఎక్కువగావుంది శరీరాన్ని కత్తితో కోస్తున్నట్లుంది "తొందరగా లాగాల్రా" అన్నాడు బండిలోని వ్యక్తి సరేనన్నట్లు బండినింకా విసురుగా లాగుతున్నాడు కష్టానికి తగిన కూలి యివ్వకపోతాడా అని బండిలో బ్రిడ్జిదాటి పోస్టాఫీసు సందుగుండా పోతూవుంది "ఏయ్ రిక్షా" అన్నకేక విని రిక్షావాడాగి "ఎవడో పోలీసులాగున్నాడు బాబయ్యా! దానితో గుండె ఒక్కసారి ఆగినంత పనయింది లోపలివ్యక్తికి కేకవేసిన వ్యక్తిదగ్గరకు వస్తూ మూటనీ, మనిషినీ చూసి ఏయ్! యింతరాత్రప్పుడు ఎక్కడ్నుంచి తెస్తున్నావ్ యీబియ్యం దొంగవెధవలు ఎన్నిసార్లు చెప్పినా బుద్ధిలేదు. పద స్టేషనుకు" "రక్షించాలి ఏదో తిండికి తెచ్చుకుంటున్నాము. అమ్మడానికి కాదు బాబూ!" "ఈ పాఠా ఎవరికి తెలియవులే పద స్టేషనుకి అక్కడ చెప్పుకుందువుగాని "మీరూ అట్లాంటే ఎట్లాబాబూ!" అంతలో యింకొక వ్యక్తి అక్కడకు చేరాడు వచ్చినవ్యక్తి "ఏదో! తిండి గింజలంట పోనీయండీ! ఏదో యిచ్చుకుంటాడుతే" అన్నాడు పోలీసు కొస్త మెత్తబడి "వీళ్లను యిట్లా పోనీలే అని విడిచిపెడ్తే, అందరికీ యిదేవ్యాపారమైపోయింది "పోనిస్తురూ! మీరు స్టేషనుకు తీసుకువెళ్తే ఒక్కకాణీ రాదుమీకు ఏదో యిస్తాడు పాపం! మీరుకూడ రాత్రుళ్లు చలనక తిరుగుతున్నారు ఆమాత్రం ముట్టజెప్పకపోడు ఏదో యిచ్చి పంపే" యన్నాడు రిక్షాలో కూర్చున్న వ్యక్తితో పెద్దన్యాయమూర్తిలాగ వెంటనే మొలనుండి రూపాయితీసి పోలీసుచేతిలో పెట్టాడు "ఇదేంటి! నేనేం అడుక్కుంటున్నాననుకున్నావా! "అదేంటయ్యా రూపాయి కూరకేచాలదు ఏదో తగినంత యియ్యాలికాని ఆయనే స్టేషనుకు తీసుకుపోయాడంటే జుల్మానా పడుతుంది ఇంకోరూపాయిచ్చేయ్ అనగానే వెంటనే యింకోరూపా యివ్వగానే యిద్దరూ వెళ్లిపోయారు ?పానీలేరా! చెరో రూపాయి దొరికింది అన్నమాటలు రిక్షావాని చెవుల్లో బడ్డాయి "లోకంలో ఎంత మోసం జరుగుతుంది న్యాయానికి నిజాయితీకి రోజులుకావు" అనుకున్నాడా రిక్షావాడు కండ్లవెంబడి వచ్చేనిద్రను, అవులింతలద్వారా ఆపుకుంటూ, వేడిగా శ్వాస పీలుస్తూ బండిని బలంగా లాగుతున్నాడు ఆంజనేయస్వామి గుడివచ్చింది" ఆపు యింటిదగ్గర "అనగానే రిక్షా ఆగింది మూటనుతీసి రిక్షావాడు గుమ్మంలో పెట్టాడు ఒకరూపాయి డబ్బులైనా యిస్తాడని ఆశతో చూస్తున్నాడా రిక్షావాడు కాని ఆవ్యక్తి లెక్కపెట్టి, మూడుబేడ కాసులు రిక్షావాని చేతిలో పెట్టగానే రిక్షావానికి ఒక్కసారి కూలిపోయినంత పనయింది "ఇదేంటి బాబయ్యా! ఇంత చలిలో, యింతదూరం, యింతరాత్రప్పుడు వచ్చానే, అరణాలా బాబయ్యా! కష్టానికి తగిన కూలిగాదు బాబూ! ముప్పావలాన్నా యివ్వండి" "ముప్పావలా! రూపాయా! మీ రిక్షావాళ్లు చాలా పొగరెక్కి ఏడుస్తున్నారు ఏదో రాత్రిగదా! అని ఆర్నాలిచ్చాను పగలైతే పావలే ఫో" అంటూ కసిరికొట్టి లోపలికి వెళ్లిపోయాడు రిక్షావాడు బిక్కమొగంవేసి "ఎవడో పోలీసు వాడొచ్చి డబాయించగానే రెండురూపాయిలు తీసియిచ్చాడు ఇంతకష్టపడ్డ నాకు అరణాలు ఎక్కడుంది న్యాయం ఈ కాలంలో న్యాయానికి కూడులేదు" అనుకుంటూ వెళ్లిపోయాడు

★

కళాప్రపూర్ణ కీ॥ శే॥ కాశీనాధుని నాగేశ్వరరావుగారి ఉత్కృష్టరచన

ఆంధ్రవాఙ్మయ చరిత్ర

సరికొత్త పద్ధతిని, సంగ్రహరూపంలో నడచిన సమగ్రసమీక్ష వెయ్యేండ్ల వాఙ్మయ చరిత్రకు విశుద్ధదర్పణం పాత చరిత్రల నన్నిటిని అవలోకనచేసి, సమన్వయించి క్రోడీకరించిన నిసలయిన చరిత్ర

★

శాసనాలలోనూ పాటిలోనూ అవ్యక్తస్వరూపంలో ఉండిఉండి, నన్నయభట్టుమా అని ఒక్కఊపున దివ్యాకారంతో బైటపడి, నానాటికి నవ నవోజ్వలంగా వికసించిన మన వాఙ్మయం పోయిన పలుపోకడలను పోడిమితో చూపెట్టజాలిన ఉత్తమ గ్రంథం

★

వెల రు 2-0-0 లు,

తపాలాఖర్చు ప్రత్యేకము

గనోక్విక్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.